12

# చెరానంతర కాలము

## జెరుబ్బాబెలు క్రింద తిరిగివచ్చినది మొదలుకొని
## పాత నిబంధన రచన ముగియువరకు, (క్రీ.పూ. 536-400)

బబులోను చెరను గూర్చి ఎలా ప్రవచింపబడిందో, చెరనుండి తిరిగి వచ్చే విషయం కూడా అలాగే ముందుగా చెప్పబడింది; ఈ తిరిగి రావడమనేది బబులోను పతనంతో సంబంధం కలిగియుంది (యెషయా 13, 14; యిర్మీయా 25:12; 50; 51 అధ్యాయాలు; దానియేలు 9:1, 2లను పోల్చి చూడు). చెర కాలము డెభై సంవత్సరాలుగా యిర్మీయా ప్రవచించడం గమనార్హం. చెరగొని పోబడిన ఈ దేశము తిరిగి రావడం అనేది ఒక వింతైన వాస్తవం; చరిత్రలో అలాటిది మరేదీ లేదు. తిరిగి రావడంలో కూడా మూడు ప్రత్యేకమైన సమయాలున్నాయి.

**1. జెరుబ్బాబెలు క్రింద తిరిగి రావడం** (క్రీ.పూ. 536. దానియేలు 9; ఎజ్రా 1–6). – ప్రవచనాలనుబట్టి డెభై సంవత్సరాల చెర కాలం అంతం అయ్యిందని దానియేలు తెలిసికొనినవాడై, తన ప్రజల పక్షంగా హృదయపూర్వకమైన ప్రార్థనను అతడు చేశాడు. బబులోనును జయించి, పారసీక సామ్రాజ్యాన్ని స్థాపించిన మహా కోరెషు, ఒకవేళ దానియేలుచే ప్రభావితుడయ్యే కాబోలు, యూదులు పాలస్తీనాకు తిరిగి వెళ్లేలా శాసనాన్ని జారీ చేశాడు. రాజవంశపు యువరాజైన జెరుబ్బాబెలు, రమారమి ఏభై వేల మందిని తొలిసారిగా తమ స్వదేశానికి నడిపించాడు. నెబుకద్నెజరు పట్టుకొని పోయిన దేవాలయపు ఉపకరణములను వారు తిరిగి తీసికొని వచ్చారు. పాతది ఉన్న స్థలంలోనే వారు మరొక బలిపీఠమును కట్టి, దాని అనంతరం వెంటనే రెండవ దేవాలయానికి పునాదులు వేశారు. యౌవనస్థుల ఉత్సాహపూరిత ధ్వనులతో, ప్రాచీన దేవాలయం శోభను కన్నులారా చూచిన వృద్ధుల యొక్క కన్నీటి ధారలతోను ఆ పని ప్రారంభమయ్యింది. ఆ పనిలో కలిసికొనడానికి సమరయ్యులు అనుమతిని కోరారు. కల్తీ జనము యొక్క కల్తీ మతముతో పెట్టుకొనే బాంధవ్యంవలన కలిగే ముప్పును గూర్చి జెరుబ్బాబెలు భయపడి వారిని నిరాకరించాడు. పారసీకపు దర్బారులో తమకున్న పలుకుబడిని ఉపయోగించి, సమరయులు ఆ పనిని నిలిపి వేయడానికి ప్రయత్నించారు. పదహారు సంవత్సరాలుగా అది నిలిచిపోయింది. చివరిగా, ప్రవక్తలైన హగ్గయి, జెకర్యాల ప్రోత్సాహముతో, సమరయ్యులు మానక యిబ్బందులు కలిగిస్తున్నా, పని ఎట్టకేలకు ముగించబడింది. ఆ సమయంనుండి క్రీస్తు వచ్చేవరకు యూదులు, సమరయుల మధ్య తీవ్రమైన తగవు కొనసాగుతునే ఉంది.

**2. ఎస్తేరు రాణి కథ** (ఎస్తేరు 1–10). – మొదటి రెండు తిరిగి రావడాల మధ్య,

ఎస్తేరు గ్రంథమందు వ్రాయబడిన సంభవాలు జరిగాయి. అహష్వేరోషు, (Xerxes) హషస్త అనే గ్రీకు, పారసీకుల చరిత్రలోని వాడు, రాణియైన వస్తియందు మనస్సును కోల్పోయి, విడిచిపెట్టాడు. అతడు ఎస్తేరను అందమైన యువతిని, ఆమె జాతిని గూర్చిన విచారణ చేయకుండగనే వివాహం చేసికుంటాడు. హామాను అనే రాజ దర్బారులో పని చేసే వ్యక్తి, తనకు యివ్వబడిన ప్రమోషనుల విషయంలో చాలా గర్వించినవాడై, ఎస్తేరునకు పిన తండ్రియు, యూదుడునగు మొర్దెకైని హతమార్చ నాలోచించడం మాత్రమే గాక, యూదుల జాతినే లయపరచడానికి అతడు పూనుకున్నాడు ఎందుకంటే, మొర్దెకై అతనికి వంగి నమస్కరించలేదట. సామ్రాజ్య వ్యాప్తంగా జరుగనైయున్న ఈ శాసనానికి ఎరుగ కుండగనే అహష్వేరోషు అంగీకరిస్తాడు. తన ప్రాణాన్ని విపత్తులో నిలుపుకొని, తన జనుల పక్షంగా విజ్ఞాపన చేయడానికి రాజు యొక్క అంగీకారం (అనుమతి) లేకుండానే అతని సముఖానికి వెళ్లడానికి తెగించింది. ఆమె విన్నపం అంగీకరింపబడింది, మొర్దెకై కొరకు తాను సిద్ధపరచిన ఉరి కొయ్యమీదనే హామాను ఉరి తీయబడ్డాడు.

**3. ఎజ్రా క్రింద తిరిగి రావడం, సంస్కరణలు** (క్రీ.పూ. 458. ఎజ్రా 7-10). - జెరుబ్బాబెలు క్రింద తిరిగి వచ్చిన వారికి ఎనిమిది సంవత్సరాల తరువాత, ఎజ్రా అనే యూదుల యాజకుడు, రమారమి ఏడు వేల మందిని యెరూషలేమునకు నడిపించాడు. జెరుబ్బాబెలు యొక్క జత పనివారిలో ఎక్కువమంది మరణించి యుండవచ్చు. యూదులు సమరయులతో వివాహం చేసికొంటూ మోషే ధర్మశాస్త్రాన్ని తిరస్కరిస్తున్నట్లు ఎజ్రా కనుగొని బహుగా దుఃఖాక్రాంతుడయ్యాడు. దుష్ప్రయోగమైన వాటినన్నిటిని సంస్కరించి, పాత నిబంధన రచనలను అతడు ప్రచురించాడు లేఖనాలు శ్రేష్ఠంగా బోధింపబడడానికి గాను, సమాజ మందిర సేవలు ఆ సమయమందు ప్రారంభింపబడియుండవచ్చు.

**4. నెహెమ్యా తిరిగి వచ్చుట** (క్రీ.పూ. 445. నెహెమ్యా 1-13). యూదులలో ఎక్కువ భాగము తిరిగి రాలేదని ఎస్తేరు గ్రంథం తెలియజేస్తుంది. అయితే, ఎక్కువ సంఖ్యలో, (పారసీక) సామ్రాజ్య మంతటిలో చెదరిన వారుగా మిగిలిపోయారు. ఇలా చెదరియున్న యూదులలో నెహెమ్యా ఒకడు. అర్తహషస్త (Artaxerxes Longimanus) రాజు వద్ద గిన్నె అందించే గౌరవపదమైన ఉద్యోగంలో అతడున్నాడు. షూషను కోట వద్దకు ఇటీవల వచ్చిన యూదుల ద్వారా యెరూషలేముయొక్క శిథిలావస్థ, కాపుదల లేని స్థితిని గూర్చి అతడు విన్నాడు. యెరూషలేము వెళ్లి దాని ప్రాకారము కట్టునట్లు అతడు రాజువద్ద సెలవు పుచ్చుకుంటాడు. రాజు యొక్క ఆజ్ఞను ధరించుకొన్నవాడుగాను, ప్రావిన్సుకు గవర్నరుగాను, అతడు యూదయ దేశానికి వెళ్లాడు. భయపెట్టబడుతున్న పరిస్థితులలో, సమరయుల ద్వారా ఎడ తెరపిలేకుండ కలిగే ఆటంకాలగుండను కేవలం ఏభై రెండు దినాలలో, ఒక చేత ఆయుధము పట్టుకొని మరొక చేతితో పని చేయవలసి వచ్చినా, ధైర్యముతోను, శక్తితోను ఆ కార్యాన్ని ముగించాడు. పండ్రెండు సంవత్సరాలు నెహెమ్యా యూదులకు గవర్నరుగా ఉండిపోయి, పేదరికంలో ఉన్న ప్రజలకు తన ఖర్చునుబట్టి భారంగా ఉండకుండ తన ఖర్చును భరించుకొంటూ తన ఉద్యోగ సిబ్బంది నంతటిని ఉదార స్వభావంతో పరామర్శించుకున్నాడు. అప్పుడతడు పారసీక దేశానికి తిరిగి వెళ్లాడు. కాని యెరూషలేము తిరిగి వచ్చి, మిశ్రిత వివాహపు సమస్యలను, సబ్బాతు

అతిక్రమములను, వారిలో చొరవ చేసికొన్న యితర దుర్వినియోగాలను సరిదిద్దాడు.

**5. ఆఖరి ప్రవక్త, పాత నిబంధన ముగింపు.** – నెహెమ్యా ఆ కాలమందు లేక తరువాత, హెబ్రీల ప్రవచనం ఆఖరిగా మలాకీ ద్వారా జరిగింది. అతడు వివాహ నిబంధనను మీరిన యాజకులను, మతాచార సంబంధమైన ప్రజలను హెచ్చరిస్తూ, మెస్సీయాకు ముందుగా వచ్చిన క్రొత్త నిబంధన బాప్తిస్మమిచ్చు యోహాను "ప్రవక్తయైన ఏలీయా"ను గూర్చిన ప్రవచనంతో సరిగా పాత నిబంధన ప్రమాణిక రచనను ముగిస్తాడు.

**6. పవిత్రమైన చరిత్రలో ఖాళీ.** – పాత నిబంధన చరిత్ర గ్రంథం ఈ విధంగా ముగించబడుతుంది. నాల్గు వందల సంవత్సరాలు ప్రవచన స్వరము నిశబ్దమై నిలిచింది. ఏర్పరచుకొనబడిన ప్రజలు తిరిగి వాగ్దాన భూమిలో జీవింపనారంభించారు, అయితే మహా విశాలమైన సామ్రాజ్యంలో వారు ఒక ముక్కగానే మిగిలిపోయారు. ఇంకా అయిదు వందల సంవత్సరాలు బాధింపబడుతున్న రాజకీయ జీవితంలోనే కొనసాగారు. ఎందుకంటే, స్వతంత్ర దేశంగా ఉండే స్థితిని వారు కోల్పోయారు. పారసీకము, మాసిదోనియా, రోమా సామ్రాజ్యాలు ఒకదానివెంట ఒకటి వచ్చినవాటికి వారు లోనైయున్నారు. మెక్కబీల క్రింద మాత్రం బహు అల్పకాలం జాతీయత అనే జ్యోతిని వారు చూడగలిగారు. రాజకీయ స్వతంత్రమనే గ్రహణం వారి జాతీయత ప్రత్యేకతను అధికం చేయడానికి మాత్రమే పని చేసింది. క్రీస్తుకు పూర్వం ఉన్న నాలుగు శతాబ్దాల కాలంలో యూదులు ఏ తప్పిదమును పెంచుకున్నా, దానిలో విగ్రహారాధన మాత్రం ఒకటి కాదు. చెరలోని క్రమశిక్షణ, బహు ఘనమైన దానియేలు అతని సహచరుల యొక్క ఆదర్శము, ఎజ్రా, నెహెమ్యాల యొక్క పని శాశ్వతంగా వారిని దానినుండి బాగుచేశాయి. బలమైన దేశాలు విధించే విగ్రహారాధన మధ్య, తృణీకరింపబడిన ప్రజల చిన్న సముదాయం, ఆత్మ రూపియైయున్న ఏక దేవుని హత్తుకొని గట్టిగా నిలిచారు; లోకమంతట బహు దేవతారాధన మధ్యలో వీరు ఒకే ఒక ఒయాసిసుగా ఉన్నారు. యూదా మతమనే ముండ్ల మొక్క, వాగ్దానం చేయబడిన దావీదు కుమారుడైన దేవునియందు పుట్టించి వికసించి సార్వత్రికమైన ప్రేమ మతంగా రూపుదిద్ద బడేవరకు దేవునిచే కాపాడబడింది. అటుపిమ్మట టైటస్‌ను, రోమా సైన్య సమూహాలతో వచ్చిన యుద్ధమనే పెను తుఫానులో పడి అది శాశ్వతంగా తుడిచి వేయబడింది.